సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం

● వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఏర్గట్ల



సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన సోమా నరేష్ రెడ్డి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన సత్యం రెడ్డిపై ఫేస్‌బుక్‌లో అసత్యాలు, తప్పుడు విషయాలు ప్రచారం చేసినట్టు బాధితుడు సత్యం రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమా నరేష్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఏర్గట్ల ఎస్సై రాజు తెలిపారు.

సాగు విస్తీర్ణ అంచనా రూపొందించండి : కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

క్లస్టర్ పరిధిలోని వర్షాధారంగా పండే పంటల విస్తీర్ణం వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అంచనా వేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో పంటల విస్తీర్ణంపై సమీక్ష నిర్వహించారు. వర్షాధారంగా, చెరువు, బావులు, బోర్లు, ప్రాజెక్టుల కింద సాగు చేసే పంటల విస్తీర్ణాన్ని అంచనావేసి నివేదికలు తయారు చేయాలని తెలిపారు. వేసిన పంటల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. గ్రామాల్లో రైతుబంధు సమితి ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకోవాలని చెప్పారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఏడిఏ లు రత్న, అపర్ణ, ప్రసన్న, నూతన కుమార్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

దొంగతనం నెపం ఎత్తడంతో బాలిక ఆత్మహత్య



నవతెలంగాణ-నవీపేట్

బాలికపై పక్కింటి వారు దొంగతనం నేపం ఎత్తడంతో మనస్థాపం చెంది బాలిక ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని శివతాండ గ్రామపంచాయతీలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివతాండ గ్రామానికి చెందిన తేజవత్ లక్ష్మికి నలుగురు కుమార్తెలు ఉండగా మూడవ కుమార్తెను హైదరాబాదులో ఉంటున్న తన భర్త ఇంటికి వదిలేందుకు మంగళవారం తీసుకెళ్ళింది. ఇంటి వద్ద తన చిన్న కుమార్తె వందన(16) భర్త ధను ఉండగా పక్క ఇంటిలోని భానోత్ ప్రవీణ్ తన తల్లికి ఫోన్ చేస్తానని అతని ఫోన్ తీసుకొని మాట్లాడి తిరిగి ఇచ్చింది. ఆ ఫోన్ పౌచ్ లో ఉన్న 600 రూపాయలు వందన దొంగిలించిందని ప్రవీణ్ తో పాటు అతని తల్లి బులి భాయ్ దొంగతనం నేపం ఎత్తి తిట్టడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతురాలి తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

ఎడారి లాంటి భూమిలో పచ్చని పంటలు



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

- ప్రాజెక్టులు పూర్తి చేయడం కేసీఆర్‌కే సాధ్యం
- చెరువుల మరమ్మతులతో పెరిగిని నీటి నిల్వ సామర్థ్యం
- సాగునీటి దినోత్సవంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కెసిఆర్ ముఖ్యమంత్రి సూపరిపాలనతో గోదావరి జలాలను తెలంగాణ రాష్ట్ర ప్రాంతానికి తెచ్చిన వ్యక్తి శక్తి కెసిఆర్ అని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సావాలల్లో 6 వ రోజు సాగు నీటి వేడుకలను వర్ని మండలం సిద్దాపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మాణం చేపట్టుతున్న సిద్దాపూర్ రిజ్వయర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శివుడు గంగను శిరస్సులో దాచినట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ గోదావరి జలాలను తెలంగాణకు తేవడం కోసం కంకణం కట్టుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో సరిహద్దులలో పర్యటించి ఎక్కడైతే నీరు ఉందో అక్కడ నుంచి తెలంగాణకు నీరు తేవడానికి అడ్డుకట్టలు వేసి గోదావరి జలాలను 9 ఏండ్లల్లో కాళేశ్వరం ప్రాజెక్టులకు నీరు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ ది అని అన్నారు.

బాన్సువాడ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ఇక్కడి ప్రాంతంలో పెద్ద ఎత్తున చెరువుల కుంటల పూడికల తీత పనులను చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గంలో 213 చెరువులు ఉండగా మూడు విడతలుగ దాదాపు పది కోట్ల మేరకు ఖర్చు చేసి చెరువులను పునరుద్దరించినట్టు తెలిపారు. చెరువు కట్టలను వెడల్పు చేసినట్టు తెలిపారు. 2014 ముందు భూగర్భ జలాలు అట్టడుగున ఉండేటివి అని తెలంగాణ ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో భూగర్భ జలాలు క్రమంగా పెరిగాయని అన్నారు. మిషన్ కాకతీయ పనులు చేపట్టడంతో జలమట్టం మూడు మీటర్లకు పెరిగిందని తెలిపారు.



సాగునీటిపై సాధించిన ప్రగతి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్, అధికారులు

సిద్ధపూర్ చెరువుల అభివృద్ధి మరియు నీటి నిల్వ సామర్థ్యం పెంచుటకు గాను 72 కోట్ల 52 లక్షలు లతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

అన్ని రాష్ట్రాల చూపు.. తెలంగాణ వైపు : డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో అమరవీరులు త్యాగం చేసి కెసిఆర్ సమక్షంలో రాష్ట్రం ఏర్పడిందని ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని, తెలంగాణలో ఉన్న సంక్షేమాలు తమ రాష్ట్రాలలో అమలు చేయాలని ఇతర రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ గుజరాత్‌లో 600 రూపాయలు పింఛన్ ఇస్తే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2000 రూపాయల నుంచి వికలాంగులకు 3000 రూపాయల వరకు పింఛన్ ఇస్తున్న ఏకైక వ్యక్తి కెసిఆర్ అన్నారు. దేశ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని ఆహ్వానిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజు గాంధీ హనుమంతు, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్, చీఫ్ ఇంజనీరింగ్ శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజిరెడ్డి, జడ్పిటిసి హరిదాస్, సర్పంచ్ కల్యా బాయ్ దశరథ్, ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు, ఏఎంసి చైర్మన్ మూడు కవిత అంబర్ సింగ్, వైస్ చైర్మన్ గోపాల్, చందూర్ ఎంపీపీ లావణ్య రామ్ రెడ్డి, మండల అధ్యక్షులు గిరి, పిఎసిఎస్ చైర్మన్లు నామాల సాయిబాబా, కృష్ణారెడ్డి, ప్యారం అశోక్, ఎంపీటీసీ సాయిలు, ఫారెస్ట్ అధికారులు హబీబ్, తాసిల్దార్ విట్టల్, వసంత,ఎంపీడీవో బస్సురుద్దిన్ నీలావతి,, మద్రాసా జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కరీం, పలు గ్రామాల సర్పంచులు కార్యకర్తలు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ధర్నా చేపట్టిన వికలాంగులు

వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నిజామాబాద్ కలెక్టరేట్ ముందు విహెచ్పిఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగులు నిత్యం ఈ సమాజంలో వివక్షకు గురి అవుతున్నారు అని, వికలాంగులకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు, ఎన్నో హామీలు ఇచ్చిందని, ఆ హామీలను నెరవేర్చడానికి కేసిఆర్ కు మనసు రావడం లేదు అని దుయ్యబట్టారు. ఈ రాష్ట్రంలో శాసన సభ్యులు వారికి ఇష్టం వచ్చినట్లు వారి జీతాలు పెంచుకుంటున్నారు కానీ వికలంగులకు పెంచాల్సిన పెన్షన్ పెంచడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు అని విమర్శించారు. రానున్న ఎన్నికలలో అన్ని పార్టీలు వారి మానిఫెస్టోలో వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తాం అని మానిఫెస్టో లో పెట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ కనక ప్రమోద్ మాదిగ, విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ, ఎంఎస్పి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ డల్ల సురేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు సరికెల్ల పోశెట్టి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్‌అవైలబుల్ స్కూల్‌కు 45 మంది గిరిజన విద్యార్థుల ఎంపిక



లక్కీ డ్రా తీసే ముందు చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు లక్కీ డ్రా ద్వారా 45 మంది గిరిజన విద్యార్థుల ఎంపిక చేపట్టారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం 3, 5, 8 తరగతులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించారు. మూడవ తరగతికి 15 మంది బాలురు, 8 మంది బాలికలను ఎంపిక చేశారు. ఐదవ తరగతికి ఏడుగురు బాలురు, నలుగురు బాలికలను ఎంపిక చేపట్టారు. 8వ తరగతికి ఏడుగురు బాలురు, నలుగురు బాలికలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా గిరిజన అభివద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమ సంబరాలు విజయవంతం చేయాలి

9న నసురుల్లాబాద్‌లో భారీ సభ



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

తెలంగాణ దశాబ్ది ఉత్సాహలో భాగంగా ఈ నెల 9న నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంక్షేమ సంబరాల మహాసభను విజయవంతం చేయాలంటూ సంక్షేమ లబ్ధిదారులకు సంక్షేమ సంబరాలపై బీఆర్ఎస్ నాయకులు వివరిస్తున్నారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ లబ్ధిదారులకు సభను విజయవంతం చేయాలంటూ కోరుతున్నారు. ఈనెల 9న బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తా లో ఉన్న శ్రీ వేంకటసాయి స్కూల్ లో 9న నిర్వహిస్తున్న సంక్షేమ సంబరాలకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. సంక్షేమ సంఘం తరాలకు మండలం లోని వివిధ గ్రామాల నుంచి పదివేల మంది సంక్షేమ లబ్ధిదారులను సమకూర్చేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులను చైతన్య పరుస్తున్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కంది మల్లేష్, మైషగౌడ్, జీపి కార్యదర్శి రాజేష్ కారోబార్ రతన్, ఆరోగ్య సిబ్బంది వెంకటలక్ష్మి, అంగన్ వాడి సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చెరువుల పండగపై సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా బుధవారం అడ్లుర్ ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గురువారం ఊరూరా చెరువుల పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్ద చెరువు వద్ద నిర్వహిస్తున్న వేడుకలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బోల్లిపల్లి మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పైడి జానకి, వార్డ్ సభ్యులు, వీఆర్ఏలు, డ్వాక్రా సంఘా సభ్యులు, బెస్త సంఘం వారు,పార్టీ నాయలుకు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అంటే కాలువలు, చెక్‌డ్యాములు, రిజర్వాయర్‌లు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

- ఆయన కాళేశ్వర చంద్రశేఖర్‌రావు
- తెలంగాణ నెత్తిపై కాళేశ్వర గంగ తెచ్చారు
- కేసీఆర్‌కు రైతులపై తల్లిలాంటి ప్రేమ
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేసీఆర్ అంటేనే కాలువలు, చెక్ డ్యాములు, రిజర్వాయర్లని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ అంటే... నీళ్లు, కేసీఆర్ అంటే.. అమ్మ తీరు అలోచించడం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిపోయిన పొలాలను చూసి కేసీఆర్ దుఃఖించిన తీరును తాను చూశానని చెప్పారు. గతంలో ఎండిపోయిన పాలమూరు ఇవాళ పచ్చని పైట కప్పుకున్నదని సీఎం కేసీఆర్ సంతోషి స్తున్నారని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిజామాబాద్‌లో జరిగిన సాగునీటి దినోత్సవంలో పాల్గొని ఆమె మాట్లాడారు.

"మన బిడ్డలకు ఏమైనా సుస్తి చేస్తే వాళ్ల మంచిగయ్యేదాక వదిలిపెట్టం మనం. అమ్మ ప్రేమ అలా ఉంటుంది. కేసీఆర్ ది తెలంగాణ పట్ల, రైతుల పట్ల తల్లి ప్రేమ. అందుకోసమే కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన చేసే సమయంలో రిజర్వాయర్ల నిర్మాణం, కాలువల తవ్వకం వంటి ప్రతీ చిన్న అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందంటే అది భగీరథ ప్రయత్నం అనడంలో అతిశయోక్తి లేదు. శివునికి నెత్తి మీద గంగమ్మ తల్లి ఉంటే తెలంగాణ నెత్తి మీద కాళేశ్వరం గంగను తెచ్చింది సీఎం కేసీఆర్. ఇతం చేసిన ఆయన కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు కాదు... కాళేశ్వర చంద్రశేఖర్ రావుగా పేరు మార్చుకోవాలి" అని వ్యాఖ్యాని ంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రంలోనే కాకుండా యావత్తు భారత దేశంలో, ఆసియా ఖండంలో, ప్రపంచం లోనే అతిపెద్ద ఎత్తిపోతల పథక మని, అటువంటి ప్రాజెక్టు గురించి కేంద్ర ప్రభుత్వం గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 81 మీటర్ల నుంచి 613 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసే అతిగొప్ప ప్రాజెక్టు కాళేశ్వరమని స్పష్టం చేశారు. దేశానికి గర్వకారణంగా ఉండే ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ హెూదాను కల్పించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి నుంచి కూడా కేంద్రంలో ప్రాతినిధ్యం వహించే రాజకీయ నాయకులు ఆ మేరకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎక్కువ లబ్ధిపొందింది నిజామాబాద్ జిల్లా అని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు లేని కాలంలో ఒక్క నిజామాబాద్ జిల్లాలోని నిజాం సాగర్ ప్రాజెక్టు ఉండేదని, తర్వాత కాలంలో ఆ ప్రాజెక్టు కాలువల ద్వారా నీళ్ల రాక రైతులు ఇబ్బంది పడిన సందర్భాలను చూశామని గుర్తు చేశారు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టును ఉపయోగించుకొని ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవ పథకం పెట్టకొని రీచార్జ్ చేసుకున్నామని, హల్దీవాగుతో నిజాం సాగర్ ను నింపుకున్నామని వివరించారు. ఎండాకాలమైనా, వర్షాకాలమైనా చెరువులన్నీ నిండుకుండలా ఉండాలని, మత్తడి దుంకాలన్నది సీఎం కేసీఆర్ ఆలోచనని అన్నారు. అందు కోసం సాగునీటి రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో కూడా భేటీ అయ్యి వారిని సీఎం కేసీఆర్ ఒప్పించారని అన్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో కూడా తెలిసిన వాడు నిజమైన రాజకీయ నాయకుడని స్పష్టం చేశారు. ఆనాడు మహారాష్ట్రతో జరిగిన ఒప్పందంపై కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా మాట్లాడారని, కానీ ఆ రోజు ఒప్పందం చేసుకోవడం వల్లనే నిజామాబాద్ జిల్లా నిండుకుండగా మారిందని, అన్నపూర్ణగా ఉందని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలో లక్షా 81 వేల ఎకరాలు కాళేశ్వరం జలాలతో సాగవుతా యని తెలిపారు. చెక్ డ్యాముల నిర్మాణం వల్ల జిల్లాలో నీటి మట్టం 15 మీటర్లు పెరిగిందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుతో గతంలో జరిగినదాని కంటే మంచి ఇప్పుడే జరుగుతోందన్నారు. అప్పటి ఆంధ్రా పాలకులు తెలంగాణ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, నిధుల కేటాయింపులు జరపలేదని, ఏనాడూ నిబద్ధత చూపించలేదని విమర్శించారు. నీటి వనరులు లేకుండా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కాలువలు తొవ్వి వేల కోట్లు దోపిడి చేశారని ఆరోపించారు. అప్పటి కాంగ్రెస్ పాలనలో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా నిజామాబాద్ జిల్లాకే చెందిన సుదర్శన్ రెడ్డి ఉన్నప్పుడే ఈ ఘోరాలు జరిగాయని మండిపడ్డారు. అప్పటి పాలకుల చేతిలో సుదర్శన్ రెడ్డి కీలు బొమ్మగా ఉండేవారని, అంతకు మించి ఆధికారాలు ఉండేవికావన్నారు.

ముసుగు దొంగల హల్‌చల్

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరం లోని నాలుగవ పోలీస్ స్టేషన్ పరిధిలో ముసుగు దొంగలు హల్‌చల్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఎస్‌ఐ సందీప్ కథనం ప్రకా రం.. మంగళవారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో పాంగ్రా శివారులో గల ప్రకాష్ హ్యుండాయ్, వరుణ్ మోటార్స్, టాటా మోటార్స్ షోరూంలలో దొంగలు ముసుగు ధరించి దొంగతనానికి పాల్పడ్డారు. వరుణ్, ప్రకాష్ హ్యుండాయ్ షోరూంలో లాకర్లు తెరుచుకోకపోవడంతో దొంగలు వెనుదిరిగారు. పక్కనే ఉన్న టాటా షోరూంలో దొంగలు సీసీ కెమెరాలు ధ్వంసం చేసి సుమారు రూ. లక్ష దొంగించినట్లు నాల్గవ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఈ దొంగల ముఠా మహారాష్ట్రకి చెందిన వారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నలుగురు ముసుగు దొంగలు సెక్యూరిటీ గార్డులు ఉండగానే వెనుక నుంచి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. గతంలో ముసుగు దొంగలు చోరీలకు పాల్పడిన ఆ కేసులో పురోగతి లేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

రూ.లక్ష ఆర్థిక సాయానికి 20లోగా దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సదాశివనగర్

బిసి కుల, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం ఈనెల 20 తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బి.సి కుల, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. 18 ఏండ్లు నుంచి 55 ఏండ్ల వారు అర్హులని, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారికి 1 లక్ష 50 పట్టణ ప్రాంతలవారికి 2 లక్షలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వం నుండి ఆర్థిక లబ్ధి పొందిన వారు అనర్హులని, దరఖాస్తు చేసుకునే వారు కుల, ఆదాయం, ఆదారుకార్డు , ఆహార భద్రత కార్డు పాసుపోర్టు సైజ్ పోటో బ్యాంకు పాస్ బుక్‌తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆలయ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో ఏర్రమన్ను కుచ్చ వార్డులో హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవం వేడుకలు బుధవారం నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరంజీవులు, ఆఫీజ్, పేషెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఛలో భూంపల్లి ప్రాజెక్ట్

కాంగ్రెస్ పిలుపు

నవతెలంగాణ-సదాశివనగర్

రాష్ట్ర ప్రభుత్వం భూంపల్లి ప్రాజెక్టును పట్టించుకోలేదని, కానీ చెరువుల పండుగ పేరుతో ప్రాజెక్టు వద్ద ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధపడటం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. నేడు (గురువారం) చలో భూంపల్లి ప్రాజెక్టుకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రాణహిత, చేవేళ్ల ప్రాజెక్టు చేపడితే.. బీఆర్ఎస్ ప్రభుతం కాళేశ్వరం 22, 23 ప్యాకేజీ పనుల పేరిట గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. భూంపల్లి ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని, ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై దశాబ్ది ఉత్సవాలు చేసే అర్హత లేదని పేర్కొన్నారు. అందుకే చలో భూంపల్లి ప్రాజెక్టుకు పిలుపునిచ్చామని, పెద్దఎత్తున చేపట్టనున్న ధర్నాకు మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సైతం హాజరుకానున్నట్టు తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కంటివెలుగుతో కంటి సమస్యలు దూరం



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-జుక్కల్

గ్రామీణ ప్రాంత వెనుక బడిన ప్రాంతాల పేద ప్రజలకు కంటి వెలుగు వరం లాంటిదని శిబిరాలకు హాజరై కంటి సమస్యలను దూరం చేసుకోవాలని మండలంలోని పడంపల్లి సర్పంచ్ గణేష్ పటేల్ అన్నారు. బుధవారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. కొనసాగుతున్న తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ గ్రామంలో వారం రోజుల పాటు కంటి వెలుగు పథకంలో కంటి పరిక్షలు, మోతి బిందు, ఇతర సమస్యలకు ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇస్తున్నట్టు తెలిపారు. 18 ఎండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉచిత కంటి పరిక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఏఎన్ఎం శాంతాబాయి, ఆశా వర్కర్ బాగ్యశ్రీ , జేపిఎస్ భరద్వాజ్ , అంగన్ వాడి టీచర్ లక్ష్మిబాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కొమ్ము నాగయ్య (60) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న మాజీమంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు అంకం కృష్ణారావు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రావు, బిక్కజి రాజు, ఈశ్వర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
గురువారం 08 జూన్ 2023

మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో మిగిలిన ఇంటర్ ప్రథమ సంవత్సరం సీట్ల భర్తీకి ఈ నెల 6 నుంచి 15వ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సమన్వయకర్త బి సంగీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు %ఎషఎ్‌ంఓతీఎం.ఖఎ.జఅ ంఓ%ఎ లో దరఖాస్తు ఫీజు కింద100 రూపాయలను క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, లేదా లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సంగీత సూచించారు. పదో తరగతిలో పొందిన జిపిఎ ఆధారంగా సీట్లను భర్తీ చేయబడుతుందని సంగీత వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గోడలపై మహనీయుల చిత్రాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నగరం లోని కంఠేశ్వర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద నిర్మించిన గోడలకు రంగులు అద్దుతూ డిజైన్‌లు వేస్తూ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. మహనీయుల చిత్రాలను పెయింటింగ్ చేస్తున్నారు. వాటిని నగర ప్రజలకు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్

- తెలంగాణ దేశానికి అన్నం పెట్టి రాష్ట్రంగా ఎదిగింది
- రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- పంటకు సాగునీరు.. ప్రతి ఇంటికి తాగునీరు
- ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి
- సాగుకు పుష్కలంగా సాగునీరు అందిస్తున్న సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే షకీల్ ఆమేర్



జక్రాన్‌పల్లి : మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవ తెలంగాణ-జక్రాన్‌పల్లి/ఆర్మూర్/బోధన్

ప్రతి ఇంట్లో దేవుడు లాగా సంక్షేమ పథకాలు కెసిఆర్ అందిస్తున్నాడని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని అర్గుల్ గ్రామ శివారులో మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద గల గురడి రెడ్డి జిల్లా కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటి దినోత్సవం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై మాట్లాడారు.

వృద్ధులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్లు అందిస్తూ వారి ఇండ్లలో దేవుడిలా కొనసాగుతున్నాడు అని అన్నారు. ఇతర పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా ఎదిగిందని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రారంభించి పెండింగ్లో పడిన కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, దేవాదుల, కొమరం భీముడు ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం వాటిలో కొన్నింటిని ప్రాణహిత-చేవెళ్ల, రాజీవ్ దమ్మగూడెం, శ్రీరామ్ సాగర్ వరద కాలువ కాంతనపల్లి లాంటి ప్రాజెక్టులను తెలంగాణ అవసరాలకు అనుగుణంగా పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఆమోదించి అటకెక్కించిన పాలమూరు రంగారెడ్డి, ఆర్ విద్య సాగర్ రావు దిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు, తాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. నిధులు లేక నిర్వహణ లేక నిర్లక్ష్యానికి గురై శిథిలమైపోయిన నాగార్జునసాగర్, నిజాంసాగర్ లాంటి సాగునీటి ప్రాజెక్టుల కాలువలను వ్యవస్థలను ఆధునీకరించి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్సీ బద్రి నారాయణ, అశోక్ కుమార్, డిప్యూటీ ఈలు, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఐసిడిఎమ్ ఎస్ చైర్మన్ సాంబారి మోహన్, జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కుంచాల విమల రాజు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండలంలోని మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్:కోటి ఎకరాలలో పంటకు సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా పట్టణంలోని గూండ్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బుధవారం జరిగిన సాగునీటి దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైనే 'నీళ్ల,నిధులు, నియామకాలు' అని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్టు ఇరిగేషన్ పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టు మహాద్భుతమని అన్నారు. ఎండాకాలంలోనూ చెరువులు నిండు కుండలుగా మారాయని, మిషన్ కాకతీయ ద్వారా ఆర్మూర్ నియోజకవర్గంలో 220 చెరువుల పునరుద్ధరణ జరిగిందని తెలిపారు. చెరువుల్లో చేపలు పెరిగి మత్స్యకారుల జీవితాలు కుదుట పడ్డాయియని, కొత్త ఆయకట్టు పెరిగి రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. తొమ్మిది వేల ఎకరాలకు సాగునీరిచ్చే పత్తేపూర్-చేపూర్ లిఫ్టు ఇరిగేషన్ పథకం కోసం సీఎం కేసీఆర్ రూ.150 కోట్లు మంజూరు చేశారని, గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 365రోజుల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు బటన్ నొక్కి నీటిని డ్రా చేసుకొనే ఏటీఎంగా మార్చుకున్నామని తెలిపారు. గూండ్ల చెరువు ట్యాంక్ బండ్ కు రూ.5కోట్లు, బొంకనపల్లి-ధర్మారం లిఫ్టు కు రూ.11.70 కోట్లు, మునిపల్లి- మాక్లూర్ లిఫ్టుకు రూ. 26.70 కోట్లు మంజూరు చేసిన మనసున్న మహారాజు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దయ వల్ల ఆర్మూర్ నియోజకవర్గంలో 320 కోట్ల విద్యుత్ సబ్సిడీలు వచ్చాయన్నారు. కేసీఆర్ సీఎంగా, తాను ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, మునిసిపల్ చైర్మన్ పండిత్ వినీత పవన్, మాజీ చైర్మన్ బబ్లూ, ఎంపీపీ నరసయ్య, నందిపేట్ ఎంపీపీ సంతోష్, మాక్లూర్ ఎంపీపీ ప్రభాకర్ జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పూజ నరేందర్, రైతు నాయకులు రజనీష్, నరేందర్, సుధాకర్, రంజిత్, చిన్నారెడ్డి, వాసు,సాయిరామ్, దేవేందర్, వినోద్, కౌన్సిలర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బోధన్:తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరును పుష్కలంగా అందిస్తున్నది దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది కార్యక్రమంలో భాగంగా సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గంలో చెక్ డ్యాంలు నిర్మించి సాగునీటిని అందించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులు సాగునీటికి, కరెంటుకు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, దాంతో రైతులు ప్రాణాలు సైతం కోల్పోయారని అన్నారు.. కోట్ల రూపాయలతో సాగర్ కాలువలను ఆధునికరించి రైతులకు పుష్కలంగా సాగునీరు అందిస్తున్నామని అన్నారు. మిషన్ కాకతీయ పథకంలో చెరువులను పునరుద్ధరించి ఎల్లవేళలా నీరు నిల్వ ఉండేలా కృషి చేయడం జరిగిందని అన్నారు. దేశంలోనే అతిపెద్ద కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. ఆరుతడి పంటలకు సైతం పుష్కలంగా నీరు అందిస్తున్నామన్నారు. నాయకులు మత కలహాలు సృష్టిస్తూ నీచ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిని బలపరిచి మరోసారి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ బుద్దె సావిత్రి, జడ్పిటిసి లక్ష్మి, ఇరిగేషన్ డి ఈఈ సయ్యద్ అహ్మద్ జానీ , డీఈ ఈ బలరాం, లోక్య నాయక్ ,ఏఎంసీ చైర్మన్ విఆర్ దేశాయ్, ఏఎంసి వైస్ చైర్మన్ షకీల్, మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, డిసిసిబి డైరెక్టర్లు గిర్దావర్ గంగారెడ్డి, శరత్, ఎడపల్లి ,నవపేట్ ఎంపీపీలు శ్రీనివాస్, ఏళ్ల శ్రీనివాస్, జితేందర్, టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్మూర్:మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



బోధన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

కుల, చేతివృత్తుల వారికి ప్రభుత్వ ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భీంగల్

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ద్వారా ప్రభుత్వం కుల వృత్తులు, చేతివృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థికసాయం అందించనున్నట్లు యంపిడివో రాజేశ్వర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయసు గల వారు పోయిన 5 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసాయం పొందని వారు తమ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

గ్రంథాలయానికి అల్మారా బహుకరణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సుగుణాకర్ గతంలో గ్రంథాలయంను ఉపయోగించుకుని ప్రస్తుతం చెన్నై, సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉన్నత పదవిలో ఉన్నందున కేంద్ర గ్రంథాలయంపై అభిమానంతో పుస్తకాలను ఏర్పాటు చేసుకోనే 10వేల విలువ చేసే గ్లాస్ డోర్ అల్మారాను అందించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఎన్నో విలువైన పుస్తకాలు ఉన్నాయని, అదేవిధంగా విద్యార్థులకు కాంపిటీటివ్ బుక్స్, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్‌కు అల్మారాను అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్ అల్మారాను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు కాంపిటేటివ్ పుస్తకాలు, ఇతర తరగతి పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి, తారకం, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

నేడు చెరువుల పండగకు కవిత రాక



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఈ నెల 8న నిర్వహించే చెరువుల పండగ కార్యక్రమానికి నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ హాజరవుతున్నట్లు ఎంపీపీ కే. శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎడపల్లి చెరువు కట్టపై నిర్వహించే కార్యక్రమాలకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రజలందరికీ భోజనాలు ఏర్పాటు చేశామని, ఎంఎల్‌సి, ఎమ్మెలే సహపంక్తి భోజనాలు చేస్తారని ఆయన తెలిపారు.

ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



ఆలయాన్ని దర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మేయర్, తదితరులు

నవతెలంగాణ - మాక్లూర్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణీ పాండురంగ, అయప్ప, ఆంజనేయ శివ పంచాయత సహిత ఆలయాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. వీరితో పాటు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజనర్సయ్య, పీడీ రాములు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేడు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు భవనల శాఖ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని జిల్లా మత్స్యశాఖ అధికారి జి.రాజనర్సయ్య బుధవారం తెలిపారు. 8 ఉదయం 11 గంటలకు ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మత్స్యశాఖ ఫిష్ బిర్యాని, ఫిష్ కర్రి, ఫిష్ ఫ్రై, ఫిష్ పకోడి, ఫిష్, పచ్చళ్లు, ఫిష్ కోఫ్తా లాంటి నోరూరించే 20 రకాల ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, జిల్లా పరిషత్ చైర్మన్, కలెక్టర్ హాజరవుతారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పీడీ రాములుతోకలిసి పరిశీలించారు.

పనులను పరిశీలించిన మంత్రి వేముల

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఁ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతి పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని,నిర్ణీత గడువులోగా పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని,అందుకు తగ్గట్టుగా మ్యాన్ పవర్ పెంచాలని నిర్మాణ ఏజెన్సీని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి కావాలని మంత్రి వారికి స్పష్టం చేశారు. మంత్రి వెంట మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

బోరు బావి ప్రారంభం



బోరుబావిని ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో దులుగుట్ట దగ్గర నూతనంగా నిర్మిస్తున్న (శుక్రవారం దేవుడు గుడి) మందిరం వద్ద జిల్లా బీసీ సంఘ నాయకులు, ఉమ్మడి బాల్కొండ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు జోగు సంగీత-నర్సయ్య దంపతులు తమ సొంత ఖర్చులతో నీటి వసతికై బోర్ వేయించిన విషయం తెలిసిందే. బుధవారం బోర్ బావిని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల విజయ్, 70 మంది సంఘం పెద్దలు, సర్వసమాజ్ సంఘం సభ్యులు, బీసీ నాయకులు, యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే దేవాలయాలకు నిధులు

- విగ్రహ ప్రతిష్టాపన పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గాం(పి) గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాలయాలకు అనేక రకాల నిధులు కేటాయిస్తున్నారని, ధూప, దీప నైవేద్యాలకు, పంతుళ్లకు కూడా వేతనాలు పెంచారని, ఇది అంతా కేసీఆర్ గొప్పతనం అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడు మరియు ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఎన్‌డిసిసి బ్యాంక్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, రఘు పటేల్, కూచంపల్లి జలంధర్ రెడ్డి, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రోటరీ క్లబ్ నిజామాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్



రోటరీ అంతర్జాతీయ స్థాయిలో చేస్తున్న సేవలను గుర్తిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్‌కు అంతర్జాతీయ అత్యున్నత పురస్కారాలలో రోటరీ ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్నారని అంతర్జాతీయ అధికారులు బుధవారం తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షులు సతీష్ షాహ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ విద్యా, వైద్యం, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణం వంటి అంశాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి అత్యున్నత పురస్కారం అందుకున్నట్టు చెప్పారు. రోటరీ జిల్లా 3150 పరిధిలోగల తెలంగాణలోని జిల్లాలు, ఆంధ్రాలోని జిల్లాల్లో ఉన్న 96 క్లబ్‌లలో కేవలం 30 క్లబ్లలకు మాత్రమే ఈ అత్యున్నత పురస్కారాలు లభించాయని అన్నారు. అందులో నిజామాబాద్ ఉండడం ఒక ప్రత్యేక గుర్తింపు అని అన్నారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ సభ్యులు, శ్రేయోభిలాషులు, మిత్రుల సహకారంతో ఈ పురస్కారాన్నికి ఎంపిక అయినట్టు అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను మోసం చేస్తున్నరు

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ దశబ్ది ఉత్సవల్లో భాగంగా సాగునీటి ఉత్సవాలు నిర్వహించే అర్హత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేష్, మీసాల రవి, బాల కిషన్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నాయకులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రజలను దగా చేస్తూ దశబ్ది పేరు మీద ఉత్సవాలు చేయటం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యే సాగునీటి రంగంలో నియోజకవర్గానికి ఎంచేశాడని ఉత్సావాలు జరుపుతున్నాడని నిలదీశారు. 2014 ఎన్నికల్లో ప్రతి నియోజక వర్గానికి లక్ష ఎకరాలు నీరు ఇస్తామని చెప్పి కొత్తగా ఒక్క ఎకరానికి కూడ నీరు ఇవ్వలేదని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గం అంత పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఎత్తిపోతల పథకాలే కారణమని, గుత్ప, మారంపల్లి, వన్నెల్(కె), బాద్గుణ, తల్వెద, కొండూరు, నికాల్‌పూర్, సిద్దాపూర్, దేగాం, మంథని, మగ్గిడి, డొంకేశ్వర్, వంటి ఎత్తిపోతల పథకాలు నిర్మించి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేసిందని అన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం వాటి నిర్వహణకు కూడ నిధులు కేటాయించటం లేదని, రైతులు తమ సొంత నిధులతో కాలిపోయిన, చెడిపోయిన మోటార్ల రిపర్లు చేయించుకుంటు న్నారని అన్నారు. చిక్లీ, సుర్బిర్యాల్, ఫతేపూర్, మచర్ల లిఫ్టులు కాగితాల్లోనే ఉన్నాయని, మిర్దపల్లి, కంఠం లిఫ్టలకు ఆయా గ్రామాల రైతులు ఎన్ని సార్లు విన్నవించిన మంజూరు చేయటం లేదని తెలిపారు. గుత్ప రెండో దశ పూర్తి చేయటం లేదని అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో నియోజకవర్గంకో కొత్తగా ఒక్క ఎకరానికి నీరు ఇవ్వకపోగా ఉన్న సాగు నీటి పథకాల నిర్వహణకు నిధులు కూడ కేటాయించక, కొత్తవి మంజూరు చేయక ఏ మొఖం తొ ఉత్సావాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు.

9న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 9న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మూడవరోజు రిలే నిరాహార దీక్షల్లో వై.ఓమయ్య పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు గత సంవత్సరం నుండి రావాలసిన బకాయి బిల్లులను, కేసీఆర్ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన వేతనాలను నేటికీ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లాకు రావలసిన ఎనిమిది కోట్ల బకాయి బిల్లులను చెల్లించాలని, ప్రతి విద్యార్థికి మెస్ చార్జీ 15 రూపాయలకు పెంచాలని, పని భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని, కోడిగుడ్లను, వంట గ్యాస్ ను, వంట సామాగ్రిని ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి నెల ఎంఈఓ, తహసీల్దార్, ఎండిఓలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం పెడచెవిన పడుతున్న సందర్భంగా ఈ నెల 9న కలెక్టర్ కార్యాలయ ముట్టడికి జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చక్రపాణి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం నాయక్, యూనియన్ నాయకులు భూమయ్య, గంగామణి, లక్ష్మి, స్వరూప కార్మికులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో వెల్ఫేర్‌డేకు ఏర్పాట్లు

నవతెలంగాణ-మద్నూర్



రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా రేపు వెల్ఫేర్ డే ప్రోగ్రాంలో భాగంగా నియోజకవర్గ స్థాయి వేడుకలు మద్నూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను ఎంపీడీవో గౌడ్, తహసీల్దార్ అనిల్ కుమార్, పశు వైద్య డాక్టర్ బండి వార్ విజయ్, స్థానిక సర్పంచ్ సురేష్ తదితరులు బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడానికి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే పాల్గొంటారని మండల అధికారులు తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలలో జడ్పీటీసీకి అవమానం

నవతెలంగాణ-పిట్లం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో జెడ్పిటిసికి ఘోర అవమానం జరిగింది. బుధవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ హాలులో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి దినోత్సవ వేడుకలలో స్థానిక జడ్పిటిసి అరికెల శ్రీనివాస్‌రెడ్డికి స్టేజ్ పైకి ఆహ్వానించకపోవడంతో నిరాశకులోన య్యారు. ప్రోటోకాల్ పాటించకపోడంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జడ్పీటీసీ

మద్యపానం నిషేదిస్తూ గ్రామస్తుల తీర్మానం

నవతెలంగాణ-దోమకొండ

గ్రామంలో పూర్తిగా మద్యపానం నిషేదిస్తూ మండలంలోని ముత్యంపేట్ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానించింది. బుధవారం జీపీ కార్యాలయం వద్ద సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, పాలక వర్గం, గ్రామస్తుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే 50 వేల రూపాయల జరిమానా విధించాలని తీర్మానించారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారి వివరాలు తెలిపిన వారికీ 5 వేల రూపాయలు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పాలక వర్గం సభ్యులు, శ్రీనివాస్, మధు, మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

చెరువుల పండగకు ఏర్పాట్ల పరిశీలన



చెరువుల వద్ద ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నసురుల్లాబాద్(బీర్కూర్)

తెలంగాణ దశాబ్ది ఉస్తవాలలో భాగంగా 8న గురువారం నిర్వహించనున్న ఊరూరా చెరువుల పండుగను విజయవంతం చేయాలని బీర్కూర్ ఎంపీడీఓ బానుప్రకాస్ తెలిపారు. బుధవారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న ఊరు చెరువు కట్టను పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో చెరువు కట్టపై బోనాల పండుగ వన భోజనం కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.

నసురుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామ చెరువులో గ్రామ సర్పంచ్ పురం వెంకట్ రమణ ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఉరురా చెరువుల పండగ సంబరాలకు కావలసిన ఏర్పాట్లపై సమీక్షించారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుల ఎంపిక



యూత్ కాంగ్రెస్ మండలాల అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షలకు శివ సేనరెడ్డి బుధవారం నియామక పత్రాలను అందజేశారు. ఎల్లారెడ్డి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎస్ కె నిజాం, గాంధారికి సంగెం రాజును, సదాశివనగర్‌కు లింగారెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి నియామకపత్రాలు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైనటువంటి మండల్ యూత్ ప్రెసిడెంట్ లు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తమ ఎన్నికకు సహకరించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

గాంధారి : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సంగెం రాజు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గాంధారి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తన నియామకానికి కృషిచేసిన నియోజవర్గ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

రైతుల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-పిట్లం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

రైతుల అభివృద్దే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ సాగునీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత మిషన్ కాకతీయ పథకంతో కాకతీయులు, రెడ్డి రాజులు కాలంలో నిర్మించిన 75 వేల చెరువులలో నాలుగు ఫేస్‌లలో 46 వేల చెరువులను 26 వేల కోట్ల రూపాయలతో చెరువు కట్టలు, తూముల రిపేర్, పూడిక తొలగించడం, గట్టు కాల్వల పనులు చేపట్టినట్టు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో 265 చెరువులలో మిషన్ కాకతీయ కింద 4 ఫేస్‌లలో 85 కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు చేసినట్టు తెలిపారు. గత సంవత్సరం భారీ వర్షాలు కురిసినప్పటికీ ఏ ఒక్క చెరువు కట్ట తెగిపోయి రైతులకు నష్టం వాటిల్ల లేదన్నారు. కెసిఆర్ దూరదృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన నేపథ్యంలో నిజాంసాగర్ ప్రాజెక్టు నీటితో కళకళలాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ఎల్లవేళలా సాగునీరు అందుతుందన్నారు. చెరువుల పూడికతీత పనులతో పాటు నియోజకవర్గంలోని కాకి వాగు, పిల్లి వాగు, ఏంపల్లి మత్తడి, కుక్కల వాగు మత్తడి నిర్మాణం రైతుల 40 సంవత్సరాల కలను సహకారం చేసే దిశగా సీఎం కెసిఆర్ ఎంపల్లి మత్తడి, కుక్కల వాగు మత్తడిలను కలిపి నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణము చేపట్టి 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధముగా 476 కోట్లు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు. మరో 10 వేల ఎకరాలకు గాను 80 కోట్లు అవసరమన్నారు. ప్రస్తుతం నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ 550 కోట్ల రూపాయల వ్యయముతో పిట్లం, నిజాంసాగర్, పెద్ద కొడప్‌గల్, బిచ్కుంద మండలాలకు కలిపి 40 వేల ఎకరాల భూమికి సాగవుతుందన్నారు. కెసిఆర్ హయంలో రైతులకు బోరు బావులకు అందిస్తున్న ఉచిత కరెంట్ విధనము చెరువుల, ప్రాజెక్టు, కింద సాగవుతున్న రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నార న్నారు. గత ప్రభుత్వాల హయం లో 14 వేల విద్యుత్తు కనెక్షన్లు ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి 25 వేల కనెక్షన్ల వరకు పెంపొందించారన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద 7 వేల ఎకరాలు సాగవుతుండగా, కౌలాస్ ప్రాజెక్టు కింద 9 వేల ఎకరాలు సాగవుతుందన్నారు. నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 40 వేల ఎకరాలు సాగు కానుందాన్నారు. లెండి మంజీరా చెక్ డాం లిఫ్టు ద్వారా మద్నూర్, బిచ్కుంద మండలాల్లో మరో 22 వేల ఎకరాలు సాగునీరు అందించే విధముగా ప్లాన్ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఒక లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధముగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సాయా గౌడ్, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ మెంబర్లు, విండో చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

పంటల సాగులో మనమే నెంబర్ వన్

- మిషన్ కాకతీయ ద్వారా పెరిగిన భూగర్భ జలాలు
- కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు లేవు
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్



అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

చెరువులు పునరుద్ధరించి, ప్రాజెక్టులు కట్టడంతో నీటి లభ్యత పెరిగి.. పంటల సాగు విస్తీర్ణం క్రమంగా పెరిగిందని, దేశంలో సాగులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌స్థానంలో ఉందని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని రైతును రారాజు చేయాలని ఉద్దేశంతో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నీటి పారుదల శాఖ అధికారులు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ఆయన నీటిపారుదల శాఖ పుస్తకాలను ఆవిష్కరించారు.

అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవు తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా లేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలను చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ను మహారాష్ట్ర హర్యానా మధ్యప్రదేశ్లోని రైతులు దేశ రాజకీ యాల్లో చక్రం తిప్పాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

తెలంగాణ ఉద్యమమే నీళ్ల నిధులు నియమాకాలని ప్రధాన అజెండాగా సాగిన ఉద్యమం లో భాగంగా తెలంగాణ వచ్చాక నీటిపారుదల రంగానికి పెద్ద పీట వేశారన్నారు. అందులో భాగంగానే మిషన్ కాకతీయతో ఎన్నో చెరువులను అభివృద్ధి పరిచినట్టు తెలిపారు. దేశం మొత్తం భూగర్భ జలాలు అడుగంటి పోతే తెలంగాణలో మాత్రం ఆరు మీటర్ల పైకి భూగర్భ జలాలు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇప్పటికీ 424 చెరువులు మిషన్ కాకతీయ ద్వారా పునర్నిర్మాణం చేపట్టామన్నారు. దీంతో ఆయకట్టు 32వేల580 ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగింద న్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ పరిధిలో 22 చెక్ డాం లు చేపట్టగా దీని ద్వారా 4464 ఎకరాలు ఆయకట్టుకు సాగు నీటి సరఫరా జరిగిందన్నారు. నియో జకవర్గంలో 2014 ముందు నాలుగు లక్షల 53000 టన్నులు పంట దిగుమతి రాగా నేడు ఆరు లక్షల రూపాయల టన్నులు వచ్చిందన్నారు.

రైతు బంధు పథకంతో రైతులకు ఒక నమ్మకం ఏర్పడిందని అన్నారు. గత మే నెలలో కొండపోచమ్మ సాగర్ నుండి నిజాంసాగర్‌కు నీళ్లు తరలించి సుమారుగా మూడు టీఎంసీల నీరును నింపినట్టు తెలిపారు. నేడు మిషన్ కాకతీయ ద్వారా ఎన్నో చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయని అన్నారు. చెక్ డ్యములు నిర్మించడం వల్ల కిలోమీటర్ల మేర వాగుల్లో నీటి నిలువ ఉందన్నారు. పోచారం ప్రాజెక్టు కింద గతంలో తొమ్మిది వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు అవుతుండగా నేడు అది 20 వేల ఎకరాలు సాగు అవుతుందన్నారు. అలాగే లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ చౌదరి చెరువు లింగంపల్లి చెరువు ఇతర చెరువు పనులకు కూడా త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు.

ఈ సందర్భంగా నీటిపారుదల డిఈ వెంకటేశ్వర్ల పనితీరును ఆయన అభినందించారు. ప్రతిక్షణం రైతుల వద్ద ఉంటూ రైతులకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల మధ్యనే ఉంటున్నారని కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ మల్లేశం, ఆర్డీవో శ్రీనివాస్ నాయక్, లింగంపేట్ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధిరామిరెడ్డి, లింగంపేట్ సింగిల్విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎంపీపీ రాజ్దాస్ లింగంపేట సర్పంచ్ బొల్లు లావణ్య. ఎంపీపీ గరీబు నిస నయం. ఎంపీటీసీ. శమీనుషా.ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం. నల్లమడుగు సింగిల్ విండో చైర్మన్ రమేష. గాంధారి ఏఎంసీ చైర్మన్ సత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కల్ గ్రామంలో బుధవారం ఎయిడ్స్ నివారణపై అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించారు. పలువురుకి హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించారు. ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణే మార్గమని అన్నారు. ఆరోగ్య పరిస్థితిపై అనుమానం ఉంటే ఏరియా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి సంగారెడ్డి, ఉపసర్పంచ్ రాజిరెడ్డి,ఎ.ఎన్.యం. సావిత్రి, ఒఆర్.డబ్ల్యు. యస్. సునంధ, ఒ.ఆర్. డబ్ల్యు. పి. హనుమంతరావు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓన్లీ రెగ్యులర్ సర్వీస్ కావాలి

తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తమకు ఓన్లీ రెగ్యులర్ టు సర్వీస్ కల్పించాలని, న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు దత్తాహరి అన్నారు. రాష్ట్రంలో 12 యూనివర్సిటీలో రాష్ట్ర జాక్ పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ శరత్, డాక్టర్ గోపిరాజ్, డాక్టర్ బి.ఆర్ నేత, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంగ కిషన్, డాక్టర్ డానియల్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ దేవరాజ్ శ్రీనివాస్, డాక్టర్ జలంధర్, సందీప్ ,రాజేశ్వర్, పురుషోత్తం, డాక్టర్ నర్సయ్య, డాక్టర్ ఆనంద్ ,డాక్టర్ నరసింహులు ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ జి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

నినాదాలకే కాషాయ పార్టీ పరిమితం

- ప్రజలకు నిజాలు చెప్పవ్
- మనం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వెల్లడించాలి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలతో ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

'బీఆర్ఎస్ పార్టీ కుటుంబం చాలా పెద్దది. కేసీఆర్ మనస్సు పెద్దది. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు ఇతర పార్టీల బహిరంగ సభల కంటే పెద్దగా జరుగుతున్నాయి. గులాబీ కండువా కప్పుకున్న వాళ్లందరికీ పెద్ద బాధ్యత ఉంటుంది. గులాబీ కండువా కప్పుకున్నామంటే తెలంగాణ ప్రజలకు గులాముల్లాగా పనిచేయాలి. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలి. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారంపై ఆలోచన చేయాలని' బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం నిజామాబాద్ నగరంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలో నినాదాలు చెప్పాయే తప్పా ప్రజలకు నిజాలు చెప్పవని విమర్శించారు. కాషాయ కండువా కప్పుకున్న వాళ్లు జై జవాన్ జై కిసాన్ అని ఒర్రుతారని, డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్లు ఒర్రుడే తప్పా వాళ్లు కిసాన్ కు, జవాన్ కు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. అదే సీఎం కేసీఆర్ అమరులైన జవాన్లకు కుటుంబాలను ఆదుకున్నారని తెలిపారు.

నిజమైన దేశ భక్తుడు ఎవరైనా ఉన్నారంటే అది సీఎం కేసీఆర్ యేనని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని 65 లక్షల రైతులకు రూ. 65 వేల కోట్లును రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. రైతులు బాగుంటేనే మనం బాగుంటామని, కాబట్టి సీఎం కేసీఆర్ మనకిచ్చిన బాధ్యతను సీరియస్‌గా తీసుకొని నిర్వర్తించాలని సూచించారు. కేవలం నినాదాలకే పరిమితమైన పార్టీలను వదిలిపెట్టి అందరూ బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అంటే ఒక మహాసముద్రమని, నదులు, ఉప నదులు, పిల్లకాలువలు చివరికి వచ్చి సముద్రంలోనే కలవాలని, అంటే అన్ని పార్టీల వాళ్లు వచ్చి గులాబీ కండువా కప్పుకోవాలి తప్పా నిజామాబాద్‌లో వేరే పరిస్థితిలేదని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో పేదల గురించి ఆలోచించే ప్రభుత్వాలు లేవని, కేవలం ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పేద ప్రజల గురించి ఆలోచన చేస్తోందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఏ పథకాన్ని ఉట్టిగా ప్రవేశపెట్టరని, చాలా ఆలోచన చేసే ప్రవేశపెడుతారన్నారు. గర్భిణీ ఆడబిడ్డల కోసం కేసీఆర్ కిట్ పథకం తీసుకొచ్చారని, ఇప్పుడు 66 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని వివరించారు. చిన్న చిన్న సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఏ పథకమైన అందకపోతే అధికారు లను కలిసి పరిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల కోసం ఎంత ఎక్కువ పని చేస్తే గులాబీ కండువాకు అంత ఎక్కువ గౌరవం పెరుగుతుందని స్పష్టం చేశారు. గులాబీ కండువా చూడగానే ప్రజల కళ్లు ఆనందంతో మెరవాలన్నారు. 'మన నాయకుడు కేసీఆర్ బాటలో నడుద్దాం. ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ ప్రజల కోసం ఏ కొత్త కార్యక్రమాన్ని తీసుకురావాలనే కేసీఆర్ ఆలోచిస్తారని తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే గణేష్ గుప్తా అద్భుతంగా పనిచేస్తున్నారని కవిత ప్రశంసించారు. ఆయన చేస్తున్న మంచి పనులను చూసి ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్ లో చేరడానికి ముందుకొస్తు న్నారని అన్నారు. మల్లేష్ అనే ఒక నాయకుడు పార్టీలో చేరితే బీజేపీ వాళ్లు జలభ్ తిన్నారని తెలిపారు. మల్లేష్ బీఆర్ఎస్ లో చేరితే వాట్సప్ ల్లో దుష్ప్రచారం చేశారు. ఇంత ఇచ్చారు అంత ఇచ్చారు అని తప్పుడు ప్రచారం చేశారు. నాయకులంటే సంతలో గొర్రెల్లా కనిపిస్తున్నారా ? ఆ సంస్కృతి బీఆర్ఎస్ పార్టీలో లేదు. ఈ విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలి" అని సూచించారు. ఇతర పార్టీల వాళ్లు సామాజిక మాధ్యమాల్లో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతిపక్షాలు ఒక అబద్ధం చెబితే మనం 100 నిజాలు చెప్పి గట్టిగా కౌంటర్ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డివిజన్‌ల వారీగా సోషల్ మీడియా సెల్‌ను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే బిగల గణేష్ గుప్తా, నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, టీఎస్ డబ్యూ సి డి సి చైర్పర్సన్ ఆకుల లలిత, స్థానిక కార్పొరేటర్లు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్టేషన్ ఏరియాకు మురుగు స్వాగతం

- రోడ్డుపై నుండే పారుతున్న మురుగునీరు
- ప్రతిరోజు ప్రమాదాలే
- సాయిబాబా ఆలయానికి అదే దారి..
- మా పరిధి కాదంటున్న నవీపేట్, స్టేషన్ ఏరియా పంచాయతీలు
- నాలుగేళ్లుగా పట్టించుకునే నాథుడే కరువు

నవతెలంగాణ-నవీపేట్



గ్రామానికి వెళ్లే దారిలో నిలిచిన మురుగు నీరు

మండలంలో కొత్త పంచాయతీగా ఏర్పడిన స్టేషన్ ఏరియా గ్రామపంచాయతీకి రోడ్డుపై నుండి పారుతున్న మురుగునీరు స్వాగతం పలుకుతుంది. ఈ రోడ్డు గుండా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా.. మురుగునీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుండడంతో రోడ్డు గుంతల మయం కావడమే గాక నామమాత్రంగా మురుగు నీటి ప్రవాహం కోసం రోడ్డుకు అడ్డంగా మిషన్ భగీరథ పైపు పెట్టడంతో వాహనదారులు రోజు ప్రమాదాలకు గురవుతున్నారు.

పంచాయతీ పరిధి కాదని..


గత నాలుగు సంవత్సరాల నుండి మురుగు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు సమస్య పరిష్కారం కోసం స్టేషన్ ఏరియా సర్పంచ్ ను సంప్రదిస్తే తమ పరిధిలోకి రాదని ఏమీ చేయలేమని సమాధానం రావడం, నవీపేట్ గ్రామపంచా యతీ పాలకవర్గం కన్నెత్తి చూడకపోవడంతో రోజురోజుకు సమస్య తీవ్రత పెరిగిపోతుందని స్థానికులు వాపోతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్న

ప్రధాన రహదారి నుండి వెంకటేశ్వర కాలనీకి వెళ్ళు మార్గంలో మురుగులోనే ప్లాస్టిక్ పైపు అడ్డంగా ఉండడంతో ద్వి చక్రవాహనాలు అదుపుతప్పి పడిపోయి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ వారంలోనే గోసంగి లక్ష్మి మోటార్ బైక్ పై నుండి పడి నడుముకు గాయాలై ఆసుపత్రిపాలైంది. రాయల కృష్ణ, కే. కిషన్ లు సైతం బైక్ పై నుండి పడి పోగా మోటార్ బైకులు డ్యామేజ్ అయ్యాయి. అలాగే మండలంలోని ప్రఖ్యాతిగాంచిన సాయిబాబా ఆలయం వెంకటేశ్వర కాలనీలో ఉండడంతో భక్తుల సైతం అదే దారిలో ప్రయాణిస్తుండడం మురుగునీరు స్వాగతం పలకడంతో భక్తులు పాలకులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సరిహద్దు కాదని చెబుతున్నారు

రాయల కృష్ణ, స్థానికుడు



గత నాలుగు సంవత్సరాలుగా మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతుంది. తాత్కాలికంగా రోడ్డుకు అడ్డంగా మిషన్ భగీరథ పైపు పెట్టడంతో మరింత ప్రమాదకరంగా మారి రోజు ప్రమాదాలు జరుగుతు న్నాయి. సర్పంచ్‌కు సమస్యను విన్నవిస్తే పరిధిలోకి రాదని నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. దశాబ్ది ఉత్సవాలు చేసుకోవడం కాదు.. పంచాయతీగా మారి ఐదేళ్లు కావస్తున్న ఇటువంటి మౌలిక సమస్యలు పరిష్కారం చయడంలో అధికారులు చొరవ చూపాలి.

విద్యుత్ ఘాతంతో రెండు పాడి గేదెల మృత్యువాత



నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రానికి చెందిన ఓ రైతు తన పాడి గేదెలను మేపడానికి వెళ్తుండగా విద్యుత్ ఘాతాంతో మృతి చెందాయి. రైతు మహేందర్ వివరాల ప్రకారం... బుధవారం మహేందర్ అనే రైతు తన పాడి గేదెలను మేపడానికి వ్యవసాయ పంట పొలాలకు వెళ్తున్నాడు. పంట పొలాల్లో తెగిపడి ఉన్న విద్యుత్ వైరు తగిలి విద్యుత్ ఘాతంతో మృతి చెందాయని అన్నారు. రెండు పాడి గేదెల విలువ 80వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది, పశు వైద్య అధికారి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

సెల్‌ఫోన్ రిపేర్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డిచ్ పల్లి వారి ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రిపేర్ ఈనెల 8నుండి ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఈనెల 12నుండి ప్రారంభమవుతుందని 30 రోజులు శిక్షణ ఉంటుందని సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణతోపాటుగా ఉచిత భోజన సదుపాయం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. .శిక్షణా అనంతరం ధ్రువీకరణ పత్రం అందిస్తామని వివరించారు. 19 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు వచ్చే వారు తమవెంట ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, 10 వ తరగతి ధ్రువీకరణ పత్రం, ఐదు ఫోటోలు తెచ్చుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవలని సూచించారు.ఏదైనా సమాచారం కోసం ఎస్‌బిఐ శిక్షణా కేంద్రం ఘన్పూర్ రోడ్ డిచ్ పల్లిలో నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 08461 295428 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

దోస్త్-2023 స్పెషల్ కేటగిరి విద్యార్థుల సర్టిఫికెట్ పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి (దోస్త్ 2023) స్పెషల్ కేటగిరికి సంబంధించిన పిహెచ్/సిఎపి అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 8 నుండి తెలంగాణా యూనివర్సిటీలోని పరిపాలన భవనంలోని డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ కార్యాలయంలో జరుగుతుందని తెలంగాణ యూనివర్సిటీ దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సంబంధిత విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వెరిఫికేషన్ కు హాజరుకావాలని పేర్కొన్నారు. అదేవిధంగా NCC /Extra curricular Activities కలిగిన విద్యార్థులు ఈనెల 9వ తేదీన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని తెలిపారు. వెరిఫికేషన్‌కు వచ్చే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు అదనంగా మరో రెండు సెట్ల జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు www.telanganauniversity.ac.in వెబ్ సైట్‌ని సంప్రదించాలని కోరారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయండి

- కార్మిక సంఘాల జేఏసీ వినతి
- లేకుంటే 21 తరువాత సమ్మె
- 12న చలో కలెక్టరేట్



వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం డిపిఓ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జంగం గంగాధర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ జీవో నెంబర్ 60లో పేర్కొన్న విధంగా వెంటనే 19 వేతనం అమలు చేయాలని కోరారు. మేడే సందర్భంగా వెయ్యి రూపాయలు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటన సరిపోదని, వెంటనే వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని అన్నారు. జీపీ కార్మికులందరికీ వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన కార్మిక కుటుంబానికి 10 లక్షలు, సాధారణ మరణానికి 5 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఈనెల ఐదున రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి జీపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఈనెల 21 తరువాత సమ్మె అనివార్యమవుతుందని తెలిపారు. జీపి జేఏసీ పిలుపులో భాగంగా ఈనెల 12న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు జేపీ గంగాధర్, డి పోశెట్టి, సొప్పరి గంగాధర్, ఇందూరు రాజయ్య, రసూల్, శ్రీనివాస్ సిఐటియు నాయకులు మ్యాదరి గంగారాం, మేకల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

11న దశాబ్ది కవి సమ్మేళనం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు " ఉద్యమ తెలంగాణ-ఉజ్వల తెలంగాణ" అనే అంశంపై ఈనెల 11న జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి కవి సమ్మేళనం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో పాలుపంచుకునే కవులు, కవయిత్రులు మూడు పద్యాలను లేదా 20 పంక్తులను మించని వచన కవిత చదవవలసి ఉంటుందని, తమ రచనలు ఎటువంటి వివాదాస్పద అంశాలు లేకుండా చూడాలని, పాల్గొనే సాహితీవేత్తలు పాస్పోర్ట్ సైజు ఫొటోతో సహా తమ రచనను, హామీ పత్రంను ఈనెల 8లోగా డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. కవి సమ్మేళన నిర్వహణ బాధ్యతను డాక్టర్ వి త్రివేణి (9951444803), గంట్యాల ప్రసాద్ (9440356306), డాక్టర్ కాసర్ల నరేశ్ రావు (9441406252), తిరుమల శ్రీనివాస్ ఆర్య (8374002227), మద్దుకూరి సాయిబాబు (8897213286), ఘనపురం దేవేందర్ (9948032705) లతో కూడిన కమిటీ చూస్తుందని ఆయన తెలిపారు. వివరాల కోసం కమిటీ సభ్యులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ వివరాల ప్రకారం... నిజామాబాద్‌నగరంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన రావుల మహేందర్(37) సేల్స్ మెన్‌గా పని చేసేవాడు. మహేందర్ మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది సోమవారం అర్ధరాత్రి సమయంలో తన ఇంట్లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంలో కుటుంబ సభ్యులు మూడవ పోలీసులకు సమాచారం అందించారు. భార్య సునీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ బుధవారం తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ బుధవారం తెలిపారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ వివరాల ప్రకారం.. కంఠేశ్వర్ నిజామాబాద్‌కు చెందిన తమ్మి రాహుల్(33) ఈనెల 4న ఇంటినుండి వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి తమ్మి పరమేశ్వర్ పోలీసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఫోటో లోని వ్యక్తి వివరాలు తెలిసినవారు మూడో టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఫోన్ నం.8712659839 లేదా 08462220350 ఫోన్‌చేయాలని తెలిపారు.

'రాజ్యాంగం మనకేమిచ్చింది' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరించిన గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్, తదితరులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జస్టిస్ హెచ్‌ఎన్ నాగమోహన్ దాస్ రచించిన నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారు ముద్రించిన 'రాజ్యాంగం మనకేమిచ్చింది' అనే పుస్తకాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆరుట్ల రాజేశ్వర్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవతెలంగాణ బుక్ హౌస్ పబ్లిషింగ్ వారు ప్రచురించిన ఇటువంటి పుస్తకం నేటి యువతరానికి, భావితరాలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని, తద్వారా మరింత సమాచారం నేటి సమాజానికి చేరుతుందని అన్నారు. ఇటువంటి పుస్తకాన్ని రచించిన రచయితకు, ముద్రించిన నవతెలంగాణ బుక్ హౌస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నవ తెలంగాణ బుక్ హౌస్ ఇంచార్జీ నితిన్, కార్యదర్శి పి.బుగ్గారెడ్డి, తారకం, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత దంపతులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని పోతంగల్‌లో శివ పంచాయతన ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుటుంబ సమేతంగా హాజరయ్యారు. హంపి పీఠాధిపతి శ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు. మంగళహారతులతో మహిళలు విద్యారణ్య భారతి స్వామిని స్వాగతం పలికి గురువారం జరిగే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముందస్తు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నాయకులతోపాటు స్థానిక ఎంపీపీ సంగెం శ్రీనివాస్, సర్పంచ్ రవీందర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ సౌదా శ్రీనివాస్, ఎంపీటీసీ రాజు, నవీన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు..

నేడు కళాశాల ప్రిన్సిపాల్, డిపార్ట్మెంట్ అధికారులకు సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కళాశాల ప్రిన్సిపాల్, డిపార్ట్మెంట్ అధికారులకు గురువారం సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై నిజామాబాద్ బాలుర జూనియర్ కళాశాల (ఖిల్లా)లో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారుల సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 12 నుండి నిర్వహించనున్న అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్ల నిమిత్తం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో పరీక్షలు నిర్వహించనున్న 37 పరీక్ష కేంద్రాలకు సంబంధించి కళాశాలల ప్రిన్సిపాళ్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ప్రైవేట్ కళాశాలల అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్లు హాజరు కావాలని తెలిపారు.

బడీడు పిల్లలను తప్పక బడికి పంపించాలి



సిరికొండ: బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సిరికొండ/బోధన్

బడి ఈడు పిల్లలను తప్పక ప్రభుత్వ బడికి పంపించాలని ప్రధానోపాధ్యాయురాలు సీతాదేవి కోరారు. బుధవారం సిరికొండలో ఇద్దరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ బోధన ద్వారా కఠినమైన విషయాలు కూడా సులభంగా, విద్యార్థులు అర్థం చేసుకోగలరని తెలిపారు. మరెన్నో సౌకర్యాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఆధునిక సాంకేతిక తోగల సైన్స్ లాబ్, యూనిఫామ్‌లు, మధ్యాహ్న బోజనం, శుద్ధమైన మంచి నీరు, సుశిక్షితులైన నిపుణులైన ఉపాధ్యాయ బృందం ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధ కృష్ణ, ఉపాధ్యాయులు మోతిలాల్, రాచర్ల గంగాధర్, పరిపూర్ణ చారి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధన్: సాలుర మండలంలోని సాలంపాడు క్యాంప్, సాలంపాడ్, కుమ్మన్‌పల్లి గ్రామాలలో బుధవారం పెంటాఖుర్ద్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి పూర్తయిన 8 మంది విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకున్నట్టు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ గౌడ్ తెలిపారు. మినార్ పల్లి, సంగెం, అమీర్ అలీ నగర్ గ్రామాల్లో బడిబాట నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ తెలపారు. కార్యక్రమంలో సిఆర్పి విజయ్, ఉపాధ్యాయులు సలీం, శివయ్య, పరశురాం, సాయిలు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

60 ఏళ్ల సాగునీటి గోసను తీర్చిన సీఎం కేసీఆర్

- సాగు నీటి దినోత్సవంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి వేముల

నవతెలంగాణ-ముప్కాల్

60 ఏళ్ల సాగునీటి గోసను తీర్చిన దార్శనిక నాయకుడు సీఎం కేసిఆర్ అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ జీరో పాయింట్ పంప్ హౌస్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన సాగునీటి దినోత్సవంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని 2014 ముందు ఏళ్ల తరబడి సాగునీటి కోసం గోస పడ్డ పరిస్థితుల నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కేసిఆర్ నాయకత్వంలో సాగునీటి రంగంలో సాధించిన విప్లవాత్మక విజయాలను వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఎస్సారెస్పీ పునరుజ్జీవపథకం, ప్యాకేజీ 21 పై రూపొందించిన డాక్యుమెంటరీ వీడియోలు పెద్ద స్క్రీన్లపై మంత్రి స్వయంగా రైతులకు వివరిస్తూ చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం సీఎం కేసిఆర్ చేసిన మేధోమథనం, పడ్డ కష్టం రైతులకు కూలంకషంగా తెలిపారు. అనంతరం పలువురు రైతులు తమ అనుభవాలను మంత్రితో పంచుకున్నారు. బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కృషి వల్ల వేల ఎకరాల పడావు భూములు సాగులోకి వచ్చాయని రైతులన్నారు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టించి ఎండిన బోర్లలో నీళ్ల వచ్చేలా చేశారని, రెండు పంటలకు నీళ్ల పుష్కలంగా వస్తున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. నాడు సమైక్య పాలనలో ఎండిన బోర్లు-బీడు భూములు ఎక్కిరెంచేవని నేడు చెరువులు, కుంటలు, బోరు బావులు, కాలువలు నిండు కుండల కళకళలాడుతున్నాయని అన్నారు. దీంతో పంటలు బాగా పండుతున్నాయని అన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా 310 కి.మీ పైకి, 200 కి.మీ సొరంగాల ద్వారా,1531 కి.మి కాల్వల ద్వారా 16 రిజర్వాయర్ల ద్వారా వచ్చిన కాళేశ్వరం జలాలు పంప్ చేసుకొని పోచంపాడు ప్రాజెక్టు నింపుకుంటున్నామని, తద్వారా అక్కడి నుండి లిప్టులు, కెనాల్స్ ద్వారా ఊరూరా చెరువులు కుంటలు నింపుకుంటు న్నామని వివరించారు. గోదావరిలో వృధాగా పోతున్న నీటిని కాళేశ్వరం వద్ద ఒడిసిపట్టి అక్కడి నుండి రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువ గుండా ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నింపుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఇవాళ ముప్కాల్ పంప్ హౌస్ జీరో పాయింట్ వద్ద విజయోత్సవ సభ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ముప్కాల్ పంప్ హౌస్ కోసం రూ. 610 కోట్లు ఖర్చు చేశామన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో గుత్ప లిఫ్ట్, బోదే పల్లి లిఫ్ట్, నాగపూర్ లిఫ్ట్, జలాల్పూర్ లిఫ్ట్, చౌట్పల్లి హన్మంతు రెడ్డి లిఫ్ట్, ఏర్గట్ల గుమ్మిర్యాల లిఫ్ట్ ద్వారా ప్రతి మండలంలో ఊరూరా చెరువులు నింపుకుంటున్నమాట వాస్తవామ కదా అన్నారు. ప్యాకేజీ 21 ద్వారా భీంగల్, వేల్పూర్, కమ్మర్ పల్లి, మోర్తాడ్ మండలాలకు సుమారు 80వేల ఎకరాలకు సాగునీరు అందించే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సుమారు రూ.100 కోట్లకు పైగా ఖర్చుతో పెద్ద వాగు కప్పల వాగు మీద 24 చెక్ డ్యాంలు ఏర్పాటు చేసుకున్నామని వాటితో బోర్లు రీజనరేట్ అయ్యాయని, 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. చిట్టాపూర్ లిఫ్ట్ పురోగతిలో ఉందని వెల్లడించారు. మండు వేసవిలో కూడా కాకతీయ కాలువ, లక్ష్మి కెనాల్, వరద కాలువ నీటితో నిండుగా ఉన్నాయని అన్నారు. కార్యక్ర మంలో జలవనరుల శాఖ సీఈ మధుసూదన్ రావు, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులుపాల్గొన్నారు.

తినే వస్తువుల్లో కల్తీ జరిగితే ఫిర్యాదు చేయాలి

- జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయావర్ రాజేశ్వర్
- ప్రపంచ ఆహార భద్రత పరిరక్షణ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లోని గాంధీ గంజ్ లో ప్రపంచ ఆహార భద్రత పరిరక్షణ దినోత్సవం జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారి టి. నాయక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయావర్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఐక్యరాజ్యసమితి 2018లో ప్రపంచ ఆహార భద్రత డేగా పాటించాలని ప్రకటించిందన్నారు. దానిలో భాగంగా ఆహార భద్రతపై ప్రజలకు, సంస్థలకు అవగాహన కల్పించడం కోసం అపరిశుభ్ర, కలుషిత హారం వల్ల సంభవించే వ్యాధుల నివారణ సురక్షిత ఆహారం వంటి అంశాలపై ప్రత్యేకంగా ఐక్యరాజ్యసమితి దృష్టి పెట్టిందని తెలిపారు ఫుడ్ స్టాండర్డ్స్ సేవ్ లైవ్స్ అనే నినాదంతో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని జరుపుకున్నామన్నారు. తినే వస్తువుల్లో కల్తీలు జరిగితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. పండ్లు కాల్షియం కార్బైడ్ తో మక్కించి అమ్ముతున్నారని అలాంటి వారికి ప్రభుత్వం ఆరు నెలల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించడానికి వీలుందని రాజేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాలకు కేటాయించిన ఫుడ్ సేఫ్టీ వ్యాన్ నిజామాబాద్ జిల్లాకు రావడం జరిగిందని, ఎక్కడైనా కల్తీ జరిగితే దీంతో పరీక్ష చేయించుకోవచ్చని రాజేశ్వర్ చెప్పారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ టి సునీత, మాజీ కార్పొరేటర్ వల్లభ సారదా శ్యామ్ తివారి, రంజిత్, శేఖర్, ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, నియోగదారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రసన

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం పలు అంగన్వాడి కేంద్రాల్లో ఆరు నెలలు నిండిన పిల్లలకు బాలామృతంతోపాటు అన్న ప్రాసన్న చేసినట్టు అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి బుధవారం తెలిపారు.నాగపూర్ అంగన్వాడి కేంద్రంలో పాల్గొని చిన్నారులకు అన్న ప్రసన్న చేశారు. తల్లి పాలతో పాటు బాలామృతం పిల్లలకు అందించడం ద్వారా పిల్లల వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉంటారని, అంగన్వాడి ద్వారా అందించే అన్ని సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో అన్నప్రాసన



కమ్మర్‌పల్లి : అన్నప్రాసన చేస్తున్న టీచర్లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనా సముందర్, ఉప్లూర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కోనా సముందర్ లోని నాలుగవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో సర్పంచ్ ఇంద్రాల రూప రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన నలుగురు చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, రమాదేవి, పుష్ప, నీరజ, ఆయాలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. ఉప్లూర్ లోని 169 అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, విటమిన్- ఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీలు, తల్లులకు ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం, మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, శోభ, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఏర్గట్ల: మండలంలోని బట్టాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు సర్పంచ్ కట్కం పద్మాసాగర్, ఉపసర్పంచ్ చిల్క బాగిర్థ అన్న ప్రాసన, గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం భీంగల్ సీడీపీఓ సుధారాణి గర్భిణులకు పౌష్టికాహారం, బాలామృతం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ స్వర్ణ, సూపర్ వైజర్ నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గోసంగీల సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-సిరికొండ

గోసంగీల సమస్యలు పరిష్కరించాలని నిజామాబాద్ జిల్ల గోసంగి కుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను బుధవారం జిల్లాకేంద్రంలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్టు గోసంగి సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... గోసంగి కుల సమస్యల గురించి వివరించామన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించి తమ కులం అభివృద్ధి కి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన గోసంగి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయన్న,జిల్ల కార్యదర్శులు, సలహాదారులు మోహన్, శంకర్, రాగవులు, కిష్టయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలా..?

- సేవాలాల్ మహారాజ్ జగదంబ మాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం ఎందుకని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. ఇందల్‌వాయి మండలంలోని వెంగల్ పాడ్ తాండలో శ్రీ జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయంలో బుధవారం ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి టిఎస్ ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి, ఆలయాలు, కమ్యూనిటీ హాల్లు, సీసీ రోడ్లకు 64 కోట్ల రూపాయల నిధులను అందజేశారన్నారు. సిజిఎఫ్ ల్యాండ్స్ నిధులనుండి 70 దేవాలయల నిర్మాణం చేసినట్టు చెప్పారు. మరిన్ని నిధుల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్‌ని అడిగామని మంజూరు చేయగానే వెంగల్‌పాడ్ గ్రామానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు గిరిజనులు ఆర్థికంగా ఎదుగుతూ రాజకీయాల్లో, విద్యాపరంగా, అనేక రంగాల్లో ముందున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం, మతాన్ని అడ్డం పెట్టుకుంటూ రాజకీయం సాగిస్తుందని అన్నారు. ఇంతకుముందు మన దేశాన్ని ఇతర మతస్తులు కూడా పాలించారని, కానీ ఇలాంటి మత రాజకీయాలు చేయలేదని, ఇలాంటి కుట్రపూరితమైన, మోసపూరితమైన రాజకీయాలు చేయడం బిజెపి వాళ్ళ తత్వమని, వీరిని ప్రజలు నమ్మవద్దని తెలిపారు. కేసీఆర్‌ని మరోసారి ముఖ్యమంత్రి చేసుకొని తాండాలను మరింత అభివృద్ధి చేసుకుందాని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, చైర్మన్ సూర్య నాయక్,సోసైటి చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ సుమిత్ర చందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, రాములు నాయక్, మహిపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల దాస్, పాశం కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.